COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,
**తేదీ : 16 మార్చి, 2017.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,
అమరావతి.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం : లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములను రైతులకు స్వాధీన పరచాలని కోరుతూ...**

అనంతపురం జిల్లా చిలమత్తూరు మండలంలో లేపాక్షి నాలెడ్జ్ హబ్ పేరుతో 2008వ సంవత్సరంలో 8844 ఎకరాల భూములను రైతుల నుంచి బలవంతంగా సేకరించారు. కొంత మంది రైతులకు తెలియకుండానే భూములను లేపాక్షి నాలెడ్జ్ హబ్ పేరు మీద మార్చివేశారు. భూములు తీసుకుని ఎనిమిది సంవత్సరాలు అవుతున్నా ఈ భూముల్లో ఇంత వరకు ఒక్క పరిశ్రమ రాలేదు. కొందరు రైతులకు పరిహారం చెల్లించలేదు. కానీ భూముల్ని మాత్రం స్వాధీనం చేసుకున్నారు. ఎనిమిదేళ్లు భూములు కోల్పోయి ఆధారం పోయిన రైతులు పరిహారం కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఒకవైపు భూములు పోయి, మరోవైపు పరిహారం అందక వారి కుటుంబాలు ఆర్థికంగా నలిగిపోతున్నారు. వారికి జరిగిన నష్టానికి వెంటనే పరిహారమివ్వాలి.

అదే విధంగా ఈ భూములు తీసుకునే సమయంలో ఇంటికొక ఉద్యోగమిస్తామని హామీనిచ్చినా ఒక్కరికి కూడా ఉద్యోగాలు రాలేదు. పైగా ఈ భూములను (లేపాక్షి నాలెడ్జ్ హబ్) బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రూ.790 కోట్లు రుణాలు పొందారు. దీనిపై సిబిఐ విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఈ భూములను ఎన్‌ఫోర్సుమెంటు డైరెక్టరేట్ జప్తు చేసింది. ఇదే తరహాలో వాన్‌పిక్ భూములను కూడా సిబిఐ జప్తు చేసింది. ఇటీవల వాన్‌పిక్ భూములను జప్తు నుంచి మినహాయించారు. లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములను కూడా ఇదే తరహాలో జప్తు నుంచి మినహాయించి రైతులకు స్వాధీన పరచాలని కోరుతున్నాం.

ఈ భూముల్లో మీరు నాగళ్ళు కట్టి దున్ని 2014 ఎన్నికలలో తెలుగుదేశం అధికారంలోకి వస్తే ఈ భూములను రైతులకు తిరిగిస్తామి హామీ ఇచ్చారు. కనుక ఇచ్చిన హామీని నిలుపుకోవాలని కోరుతున్నాం. లేపాక్షి నాలెడ్జ్ హబ్ భూములను ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టరు జప్తు నుంచి మినహాయింపజేసి, రైతులకు స్వాధీనపరచాలని కోరుతున్నాం.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి